విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వోదయ జూనియర్ కళాశాల, విశ్వసాయి జూనియర్ కళాశాలలను సందర్శించి పరీక్ష కేంద్రాల వద్ద తీసుకున్న భద్రతా చర్యలు, సిసి కెమెరాల పనితీరు, పరీక్షలు జరుగుతున్న విధానంను ఎస్పీ విజయరావు పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న 82 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించ వలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్144 సి.ఆర్.పి.సి.అమలులో ఉన్నందున గుంపులుగా ఉండకూడదన్నారు. ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్ ను ఏర్పాటు చేశామన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపునుండి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రవేశ ద్వారం వద్ద ఉన్న సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు ఇతరులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించకూడదన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన విద్యార్థుల హాల్ టిక్కెట్లు సరిచూసుకున్న తర్వాత మాత్రమే అనుమతించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర -నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు జనరల్ 115మంది కాగా వీరిలో 16 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 36 మంది కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు.మొత్తం 151 మంది విద్యార్థులుకి 133 మంది విద్యార్థులు హాజరైనారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసులు తెలిపారు.హాజరు శాతం 89 శాతం నమోదు అయ్యింది. పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది, ఎలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు మధ్య నిర్వహించారు.

నర్మద రెడ్డి పై క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనుకాడం

- నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు డి చక్రపాణి హెచ్చరిక

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరుకు చెందిన నర్మదా రెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ హరితపై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టాడని, ఈ వ్యవహారంలో నర్మదా రెడ్డిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనుకాడేది లేదని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు దద్దోలు చక్రపాణి హెచ్చరిక జారీ చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం టౌన్ ప్లానింగ్, రెవిన్యూ విభాగం అధికారులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్మదా రెడ్డి ఏదైనా సమస్య ఉంటే కమిషనర్ తో కూర్చుని మాట్లాడుకోవాలని, ఈ విధంగా వ్యక్తిగత విమర్శలకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. నర్మదా రెడ్డిని సోషల్ మీడియాలో కూడా బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. నర్మదా రెడ్డి ఉద్యోగులను కూడా ఉగ్రవాదులతో పోల్చుతున్నాడని, ఆయన వ్యాఖ్యలు మమ్మల్ని ఎంతో బాధించి మా మనోభావాలు దెబ్బతిన్నాయని చక్రపాణి పేర్కొన్నారు. మరోసారి కమిషనర్ పైన, ఉద్యోగుల మీద ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్లు పెడితే క్రిమినల్ కేసులు పెట్టేందుకు కూడా తాము వెనకాడమని చక్రపాణి హెచ్చరించారు. వాస్తవానికి నర్మదా రెడ్డి 2017లో రెండు భవనాల నిర్మాణానికి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అందులో ఒకటి వ్యవసాయ భూమి లో నిర్మాణం చేయగా టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకున్నారన్నారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లిందని, దీనిలో కోర్టు కూడా తీర్పు ఇచ్చిందని తెలిపారు. వాస్తవాలు వదిలేసి కమిషనర్ మీద, అధికారుల మీద అసత్య ఆరోపణలు చేయడం తగదు అన్నారు. మరోసారి ఇలాంటి పునరావృతం కాకుండా నర్మదా రెడ్డి జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ధనుంజయ రెడ్డి, మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు చినబాబు, కృష్ణ కిషోర్, సునీల్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెం ట్ బ్యూరో స్టేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, ఎస్ ఐ డి. మౌలాలి, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్.డా. ఏడుకొండలు నరేంద్ర, అధ్యా పకులు డి. రామాంజనేయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ విద్యార్థులు గంజాయి తదితర మాదక ద్రవ్యలకు దూరం గా ఉండాలని తద్వారా తమ భవిష్యత్ ను మంచిగా ఉంచుకోవాలి అని తెలిపారు.సెబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సెబ్ నేరంలకు సంబంధించిన సమాచారంను తెలియచేయాలనీ, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. 14500 టోల్ ఫ్రీ నెంబర్కి సమాచారం ఇవ్వవొచ్చని తెలిపారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు: శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పొన్న లూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నవులూరి లక్ష్మీ గీత అనే ఆరు సంవత్స రాల పాప పుట్టినరోజు సందర్భంగా కందుకూరులో శివాల యం, అంకమ్మ స్వామి దేవాలయం, బస్టాండ్ సెంటర్లో ఉన్న అనాథలకు, యాచకులకు, పేదలకు మరియు వృద్ధులకు దాదాపు 40 మందికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వ శ్రీనివాసులుకి హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవ్వ శ్రీనివాసరావు, కన పర్తి మనోజ్ కుమార్, చీదెళ్ల కృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యల పై సిఎంతో చర్చించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు నియోజకవర్గంలోని సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిశారు. నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా సహాయ సహకారాలు అందిం చాలని కోరినట్లు తెలుస్తోంది. రామాయపట్నం పోర్టు పనులు శర వేగంగా జరిగేలా , ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అను మతు లు వచ్చేలా, కందుకూరు , కనిగిరి నియోజక వర్గాల అభివృద్ధి కి నిమ్జ్ ప్రాజెక్టు కీలకమని ఆ ప్రాజెక్టుకు సంబందించిన అన్ని అనుమతులు వచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. కందుకూరు నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన పనులలో జ్యాపం లేకుండా చూడాలని కోరినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తియితే కందుకూ రు, కనిగిరి నియోజకవర్గంనకు దాదాపుగా రూ లక్ష కోట్లు పెట్టు బడులు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వైద్యశాల సేవలు వినియోగించుకోండి: డిడిఓ

విశాలాంధ్ర- ఉదయగిరి: ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డిడిఓ లీలావతి పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక వైద్యశాలలో విలేకరులతో మాట్లాడుతూ వైద్యులు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని తెలిపారు . ఎక్స్రే, స్కానింగ్ సేవలో అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని వేళలో కాన్పులు చేస్తామని అన్నారు. కావలి నుంచి శుక్ర శని వారా లలో చిన్నా రులకు చికిత్స అందిస్తున్నారన్నారు. చిన్నారులకు అవసం మైన శిరస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ 3 ఎన్ టు వైరస్ పై ప్రజలు అవగాహన కల్పిస్తున్నామన్నారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు భౌతిక దూరం పాటించాలన్నారు. విధిగా మాస్క్ ధరించా లన్నా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంషుద్దీన్ డాక్టర్ లీలావతి పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో తహశీల్దారు కార్యాలయం

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి తహశీల్దార్ కార్యాలయం ఆహ్లాద కరమైన వాతావరణంగా మారింది. కార్యాలయ బయట ఆవరణ అంతా పిచ్చి మొక్కలతో, చెత్త కాయతాలతో నిండి ఇబ్బందికరంగా ఉండేది. ట్రైనీ కలెక్టర్ విద్యాధరి జలదంకి కార్యాలయానికి శిక్షణ కోసం వచ్చినప్పటి నుంచి కార్యాలయ సిబ్బందిలో నూతన ఉత్సాహం నెలకొంది. ఐఏఎస్ అధికారితో పనిచేయాలనే కోరిక ప్రతి చిరుద్యోగికి ఉంటుంది. అయితే కొందరికి కలగానే మిగిలిపోతుంది. అనుకోని అతిథి వచ్చినట్లుగా ట్రైనీ కలెక్టర్ జలదంకి తహశీల్దార్ కార్యాలయానికి రావడం ఉద్యోగులలో చెప్పలేని ఆనందం నెలకొంది. ఈ క్రమంలో కార్యాలయం లోపల బయట వాతావరణమే మారి పోయింది. పరిశుభ్రత పాటించడంతోపాటు ఎక్కడ ఎవరు ఏ సీట్లో ఉండాలి అనే విధంగా కార్యాలయం అంత మారిపోయింది. మండలం నుంచి జలదంకి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారంతా కూడా కార్యాలయ తీరును చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మొదలైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ పరీక్ష లు బుధవారం మొదలయ్యాయి. తొలి రోజు185 మంది కి 172 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది పరీక్షకు గైర్హజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై విశ్వనాథ్ రెడ్డి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవే క్షించారు. నేడు ద్వితీయ సంవత్సర ఇంటర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి.

సెర్ఫ్ సీఈఓ ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్:సెర్ఫ్ సీఈవో, ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి, అడిషనల్ సిసిఎల్ ఏ సెక్రటరీ ఎండి ఇంతియాజ్ బుధవారం నెల్లూరుకు విచ్చేశారు. ఆయనను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రారంభంమైన బహుజనులు చైతన్యరథ యాత్ర

విశాలాంధ్ర-రాపూరు: ఆల్ ఇండియా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో రాపూరు మండల గ్రామాల్లో ఈ నెల 14 వతేది 20వ తేది వరకు జరగనున్న బహుజనులు చైత న్య రథయాత్రను మండల ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని యునైటెడ్ ఫోరం జాతీయ అధ్య క్షులు డేగా రవి రాఘవేంద్ర తెలియజేసారు రవి రాఘవేంద్ర, వేగులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రథం యాత్ర పెంచలకోన నుండి మంగళవారం ప్రారంభ మైందని, ప్రజలు బ్రహ్మరథం ప డుతున్నారని మండలంలో సమస్యలు తెలుసు కుంటు ముందుకు సాగుతున్న రథయాత్ర బుధవా రం కాన్షీరం 89 జయంతి కి ఘన నివాళులు అర్పించామన్నారు. రెండోవ రోజు బహుజనల చైతన్య రథయాత్ర గోనపల్లి, రాంకూరు, పెనపర్తి, ఓబులేపల్లి, ఆకలి వలస గ్రామలలో సాగిందని, 7 రోజులు జరిగే రథయాత్రను ప్రజలు అదరిం చాలని, జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర, జాతీయ ఉపాధ్య క్షులు వేగూరి విజయకుమార్ తెలిపారు. వీరితో పాటు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ గూడూ రు గోపాల్,రాష్ట్ర జనరల్ సెక్రట రీ కొంచెం ప్రసాద్, జిల్లామహిళా అధ్యక్షురాలు వేగూరి అరుణమ్మ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మల్లవరపు కోటి ప్రకాష్, తిరు పతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చింత కుంట ప్రశాంత్, మండల జనర ల్ సెక్రెటరీ పాలెపు దయాకర్, జిల్లా యూత్ ప్రెసిడెం ట్ జువ్వ ల శ్రీనివాసులు, రాపూరు మండల నాయకులు చిలు కూరు మండల నాయకులు గోనుగుంట శ్రీనివాసులు కృష్ణ పాల్గొన్నారు.

కాన్షిరాంకు ఘన నివాళులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని తానంచర్ల గ్రామంలో బడుగు బలహీన వర్గా ల అభ్యున్నతి కోసం నిరం తరం కృషి చేసిన మహనీ యుడు కాన్షిరాం 87వజన్మదినం సంద ర్భం గా ఘనంగా టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతిని ధి నువ్వుల శివరామ కృష్ణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నువ్వుల మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకోసం నిరంతర సేవలందించిన కాన్షీరం విగ్రహని కి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించామన్నారు. అయన చేసిన సేవలు, త్యాగాలను తెలిపారు. ఈ కార్య క్రమంలో రాపూరు మండల మాజీ ఎంపీపీ పాంద్ర చంద్రశేఖర్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోమాటి పెంచలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు సర్వేపల్లి కోటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వేపల్లి కోటి, ఐటీడీపీ చాంపియన్ బక్క శంకర్, గ్రామస్తులు పాల్గొని మితా యిలు పంచారు.

రైతులు ఇ- క్రాప్ పేర్ల జాబితాలు పరిశీలించు కోవాలి: ఏఓ

విశాలాంధ్ర- రాపూరు:మండలం లోని రైతులకు రాపూరు మండ ల వ్యవసాయ అధికారి సోమసుం దరం తెలియజేస్తూ 2022 సంవత్సరం రబీ సీజనులో పంట వేసిన రైతుల పేర్లు ఇ-క్రాప్ కింద నమోదు చేసినట్లు ఆ జాబితాలు వారివారి రైతు భరోసా కేంద్రంలో నోటీసుబోర్డులో తెలిపామని రైతులు తమ పేరు నమోదు వున్నాయో లేదో పరిశీలించు కోవాలని మండల వ్యవసాయ అధికారి సోమసుందర్ తెలిపారు.

టీడీపీ ఎంఎల్సి అభ్యర్థిపై కేసు నమోదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్పై నెల్లూరు దర్గామిట్ట పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నెల్లూరులోని డీకేడబ్ల్యూ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద పోలీసులతో ఆయన వాగ్వాదానికి దిగారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణతో కేసు నమోదు చేశారు.పోలింగ్ కేంద్రంలోకి పచ్చ కండువా వేసుకుని వెళుతుండటంపై జరిగింది.

మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య ఆకస్మికం గా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఎండలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో వడదెబ్బలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన తో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

వ్యాక్సినేషన్ పరిశీలించిన డిఎంహెచ్ఓ



విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక బిట్2 సచివాలయంలో జరుగు తున్న చిన్నారుల గర్భిణీల వ్యాక్సిన్ ప్రక్రియను, జిల్లా డిఎంహెచ్వో పెంచ లయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు వైద్య సిబ్బందికి చేశారు. నులిపురుగుల మాత్రల పంపిణీ పై ఆరా తీశారు. స్పందించిన సిబ్బంది 93 శాతం విద్యార్థులకు పంపిణీ చేశామని తెలపడంతో డిఎంహెచ్ సంతృప్తి వ్యక్తపరిచారు. వ్యాక్సిజన్ కూడా ఇదే స్థాయిలో నిర్వహించాలని అన్నారు. రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ఆర్ వో లవణ ద్రవాలు సిద్ధంగా వైద్యశాలలో ఉంచుకోవాలన్నారు అవసరం ఉంటే ఎండలో బయటికి వెళ్లాలి.. తప్ప అనవసరంగా తిరగవద్దు అని ప్రజలను పిలుపునిచ్చారు. ఏమైనా అవసరం ఉంటే మధ్యాహ్నం 12 లోపల పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలన్నారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని తద్వారా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య సూపర్వైజర్ అక్బర్ బాషా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైపాటి జయరామయ్య నేత్ర దానం

విశాలాంధ్ర- నెల్లూరు: కోవూరు నియోజకవర్గం పరిధిలోని విడవలూరు గ్రామానికి చెందిన మైపాటి జయరామయ్య మృతి చెందారు. కుటుంబం సభ్యులు అనుమతి మేరకు నేత్రాన్ని మన సేవా సంస్థ అధినేత దేవేళ్ల శ్రీనివాసులు రెడ్డి కృషి తో ప్రసాద్ ఐ ఆసుపత్రి టెక్నీషియన్లు, బాలాజీ, లాలేష్ లు సేకరించారు. ఈ కార్యక్రమం లో కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీతామయిలో కువైట్ వాసి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కువైట్ వాసి టి.సుండుపల్లి రఫీక్ తన కుమారుడు ఆఫ్సర్ జన్మదిన వేడుకలను నెల్లూరు గీతామయి వృద్ధాశ్రమంలో మన తెలుగు సేవా సమితి అధ్యక్షుడు నాగ నవీన్ సహ కారంతో సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గీతామయి నిర్వాహకులు పాండు నేతృ త్వంలో ఆఫ్సర్జన్మదిన కేకును వృద్ధుల చేత కట్ చేయించి భగవంతుని ఆశీస్సులు అందచేయాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ఎక్కడో విదేశాలలో ఉన్న రఫీక్ తెలుగు వారి మధ్య తన కుమారుడు జన్మదిన వేడుకలు చేసుకోవాలనే ఆశయం తో ప్రతి ఏడు లాగే ఇక్కడ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేసుకోవడం విశేషమని అన్నారు. ఆదరణ లేని వృద్ధుల మధ్య వేడుక లు నిర్వహించుకున్న ఆఫ్సర్ కి గీతామయి వృద్ధుల ఆశీస్సులు లభించాలని కోరుతున్నట్లు నిర్వాహకులు తమ్మినేని పాండు కోరారు. ఇలాంటి అభాగ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి ప్రోత్సహిస్తున్న మన తెలుగు సేవా సమితి అధ్యక్షుడు నాగ నవీన్కి టీంసభ్యులు అందరికీ అభినందనలు తెలిపారు.

ఘనంగా సామాజిక వేడుకలు

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం సామాజిక వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఇందులో భాగంగా బండగా నిపల్లి మినీ అంగన్వాడీ సెంటర్ లో బాలింత పలక రింపు కార్యక్రమం నిర్వహిం చారు. ప్రభుత్వం బాలింతలకు పంపిణీ చేసిన పౌష్టిక ఆహారం అందించి వారు తీసుకో వలసిన జాగ్రత్తలు వివరించారు. అంగన్వాడీల నుండి ముఖ్యమంత్రి ఎలాంటి సేవలు అందేలా చేసున్నారు? అందుతున్న సేవలు అన్ని వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు గుజ్జుల సుబ్బరత్నమ్మ, గర్భవతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీకి ఉపాధి హామీ పనుల బకాయిలు చెల్లించాల్సింది వాస్తవమేనా?: వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మెటీరియల్ కాంపోనెంట్ కింద ఆంధ్రప్రదేశ్కు ప్రభుత్వం రూ.700 కోట్లు చెల్లించాల్సి ఉందనే ఆంధ్రప్రదేశ్కి చెల్లించాల్సిన బకాయిలు వాస్తవమేనా?' అని పార్లమెంట్ లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అలా అయితే, 01-03-2023 నాటికి ఆంధ్రప్రదేశ్కి చెల్లించాల్సిన బకాయి విషయంయిలు ఇతర బకాయిల వివరాలు.. బకాయిలను క్లియర్ చేయకపోవడం వలన రాష్ట్రంలో ఆ పనుల అమలుపై ప్రభావం చూపుతుందా? అలా అయితే, మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన మెటీరియల్ వేతన బకాయిలు ఏమైనా ఉంటే ఎప్పటిలోగా క్లియర్ చేస్తుందో తెలుపమని ప్రశ్నించారు. అందుకుగాను స్పందించిన కేంద్రమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది డిమాండ్-ఆధారిత వేతన ఉపాధి పథకం అని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-23 లో (10.03.2023 నాటికి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 6706.08 కోట్లు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద విడుదలయ్యాయని, ఇందులో మెటీరియల్ కోసం, పరిపాలనా భాగాల కోసం రూ. 2363.46 కోట్ల తో సహాఈ పథకం కింద, మొత్తం రూ.819.12 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ కోసం పెండింగ్లో ఉన్నాయన్నారు. 01.03.2023 నాటికి 2022-23 ఆర్థిక సంవత్సరంలో వేతనాలకు సంబంధించి రూ. 205.24 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రాలు, యూటీలకు నిధుల విడుదల అనేది ఒక నిరంతర ప్రక్రియఅని, కేంద్ర ప్రభుత్వం, మహాత్మా గాంధీ ఉపాధి హామీ అమలు కోసం రాష్ట్రాలు యూటీలకు నిధులను అందుబాటులో ఉంచడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

పొదుపు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

-సెర్ప్ సీఈవో ఎండి ఇంతియాజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పొదుపు సంఘాల్లోని మహిళలు సరికొత్త ఆలోచనలతో వ్యాపారవేత్తలుగా రాణిం చాలని సెర్ప్ సీఈవో ఎండి ఇంతియాజ్ పిలుపునిచ్చారు. బుధవారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పొదుపు మహిళల ఆస్తుల పంపిణీలో కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబుతో కలిసి సెర్ప్ సీఈవో ఎండి ఇంతియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ కలెక్టర్ చక్రధర్ బాబు ఆధ్వర్యంలో నెల్లూరు డిఆర్డి ఏ వారు పొదుపు మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడంతో పొదుపు మహిళలకు బ్యాంకులు కూడా విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నాయని, ఎటువంటి షూరిటీ లేకుండా పొదుపు గ్రూపులకు 20 లక్షల వరకు రుణాలు మంజూరు చేయమని ఆర్బీఐ బ్యాంకులను ఆదేశించడంఇందుకు నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రూపులో ఇద్దరు మహిళలు కుటీర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించి గ్రామాల్లోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తం గా పొదుపు మహిళల ఆర్థిక స్వావలంబనకు సెర్ప్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, గ్యాస్ డీలర్ షిప్ లు, రోడ్డు నిర్మాణ పనులు, వివిధ రకాల పరిశ్రమల స్థాపనలో పొదుపు మహిళలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పొదుపు సంఘాలకు మంజూరు చేసే రుణాల విషయంలో ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంట్ చార్జీలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఇటీవల బ్యాంకర్లకు ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. మహిళలందరూ సంఘటిత శక్తిగా ఏర్పడి పేదరికం లేని సమాజం కోసం తమ వంతు కృషి చేయాలని, సమాజంలో ఎటువంటి మార్పు అయినా మహిళలతోనే సాధ్యమన్నారు. మహిళలందరూ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని పిలుపు నిస్తూ, వివిధ సమావేశాల్లో తనను సత్కరించిన శాలువాలతో తన భార్య తయారుచేసిన కాటన్ సంచులను పొదుపు మహిళలకు అందజేసి, సమాజంలో ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో పొదుపు మహిళల పాత్ర అమోఘమని, పొదుపు సంఘాల ప్రస్థానంలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. మహిళల ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంకులు కూడా వెంటపడి మరి రుణాలు మంజూరు చేస్తున్నాయని, మహిళలందరూ ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే బాలికా విద్య, అక్షర చైతన్యం, మాతా శిశు మరణాల నివారణ వంటి అంశాల్లో మహిళలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కూడా కనీస అక్షర పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఇందుకు అక్షర చైతన్యం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి జిల్లాలో పొదుపు సంఘాల పనితీరు, చేపడుతున్న కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం సెర్ప్ సీఈవోఎండి ఇంతియాజను డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సెర్ప్ సీఈవో ఎండి ఇంతియాజ్, కలెక్టర్ చక్రధర్ బాబు పరిశీలించి మహిళలకు ఆస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కనకదుర్గా భవాని, తహశీతల్దార్ రమాదేవి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సారమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, ఏపీఎం రుక్మిణి, ఏరియా కోఆర్డినేటర్ లలిత, డిఆర్డిఏ, సెర్ప్ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No : 342 OF 2022
Andhra Pragathi Grameena Bank, Podalakuru Branch (Rep. by its Branch Manager). - వాది
Vs
Veeramachaneni Aruna Jyothi & another - ప్రతివాదులు
To
Veeramachaneni Aruna Jyothi (D.1)
W/o Umamaheswar
R/o Penubarthi Village,
Rapur Mandal,
S.P.S. Nellore Dist.
దావానోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావ దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే. 04-04-2023దికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారాగాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరఫున న్యాయవాది

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No : 145 OF 2022
Canara Bank, Utukuru Branch, (Erst while Syndicate Bank) (Rep.by its Branch Manager). - వాది
Vs
1. Pasapala Venkataiah & another - ప్రతివాదులు
To
Pasapala Venkataiah (D.1)
S/o Eswaraiah,
R/o Utukuru Village,
Sydapuram Mandal,
S.P.S. Nellore Dist.
దావానోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావ దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే. 12-04-2023దికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారాగాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరఫున న్యాయవాది

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No : 301 OF 2022
Andhra Pragathi Grameena Bank, Podalakuru Branch, (Rep.by its Branch Manager). - వాది
Vs
1. Uggumudi Parandhami Reddy & another - ప్రతివాదులు
To
Uggumudi Parandhami Reddy (D.1)
S/o Sankar Reddy,
R/o Yeturu Village,
Chejarla Mandal,
S.P.S. Nellore Dist.
దావానోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావ దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే. 13-04-2023దికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారాగాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరఫున న్యాయవాది

నెల్లూరు రూరల్ వైపే ప్రతి ఒక్కరి చూపు

మెజారిటీ ఎంత?

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన అనంతరం మంగళవారం నెల్లూరు ఆదాల కార్యాలయం నెల్లూరు రూరల్ నేతలతో సందడిగా మారింది. రూరల్ వ్యాప్తంగా ఉన్న వైసీపీ నేతలు ఎవరికి వారు మంచి మెజార్టీ వస్తుం దని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి వద్ద ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 16న కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వైసీపీని వీడిన నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజక వర్గానికి సంబంధించి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డి, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు ఎంత ఆధిక్యత వస్తుందో వేచి చూడాల్సిందే.

పన్ను వసూళ్ల లక్ష్యాలను వందశాతం పూర్తి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి, కుళాయి, డ్రైను, ఖాళీ స్థలం, వాణిజ్య ప్రకటనల పన్నులతో పాటు ప్రతి ఇంటి నుంచి యూజర్ చార్జిల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు కమిషనర్ హరిత ఆదేశించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో కార్యాల యంలోని సమావేశ మందిరంలో కమిషనర్ బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగర పాలక సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్ ల ఆవశ్యకతపై వ్యాపార వర్గాలకు అవగాహన పెంచి, నగర వ్యాప్తంగా అన్ని షాపులను లైసెన్సుల పరిధిలోకి తేవాలని శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో (క్లాప్) భాగంగా ప్రతీ ఇంటినుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాలని, యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సచివాలయాల వారీగా నిర్దేశించిన పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల నిర్వాహకులు సేకరించిన మురుగు వ్యర్థాలను నిర్దేశించిన శుద్ధి నీటి కేంద్రాల్లో మాత్రమే వదిలేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. కాలనీలకు సమీపంలోని రోడ్ల వెంబడి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను వదిలినట్లు తమ దృష్టికి వస్తే ఆయా వాహనాల యజమా నులకు నోటీసులు అందజేయాలని కమిషనర్ ఆదేశించారు. లబ్దిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లే అవుట్ల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో పర్య వేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చ దనం వంటి మౌలిక సదుపా యాలను కల్పించి ఎట్టి పరిస్థి తుల్లోనూ ఉగాది నాటికి లబ్ధి దారులకు గృహాలను కేటా యించాలని కమిషనర్ సూచిం చారు. వివిధ యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణా ళికా బద్ధంగా వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెం చేం దుకు కృషి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగర పాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అడ్మిన్, వి.ఆర్.ఓ, ప్లానింగ్ కార్యదర్శులను సమన్వయం చేసి రీ సర్వే పనులను వేగవంతం చేయాలని, సర్వేలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరచాలని కమిషనర్ ఆదేశించారు. సచివా లయాల వారీగా రీ సర్వే పనులను పూర్తి చేసి, రికార్డులను పదిలపరచాలని కమిషనర్ సూచించారు. పన్ను వసూళ్లలో సచివాలయ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించాలని, లక్ష్యాలు పూర్తి చేయనివారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక చంచల బాబు యాదవ్ అతిథి గృహంలో ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం బహుమ తులు పంపిణీ చేశారు. విజేతలకు మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమ తులు అందజేశారు. మొదటి బహుమతి 50వేల 116 రూపాయలు స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, రెండో బహుమ తి పి చంచల బాబు యాదవ్ 25 వేల 16 రూపాయలు అందజేశారు. మూడో బహుమతిగా కంచర్ల శ్రీకాంత్ 15వేల 16లు అందజేశారు. ఈ నగదు బహుమతులకు విజేతలకు అందించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన సయ్యద్ జాఫర్ మోదీన్ కు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్లు బొజ్జ నరసింహులు, వెంకటస్వామి, టిడిపి నాయకులు మహబూబ్ బాషా, సందాని, కాంతారావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదలకు చేరువలో వైద్యసేవలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పేదలకు వైద్యసేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధా నాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని బడేవారిపాలెం సచివాలయం లో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ లో భాగంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నడవలేని స్థితిలో ఉన్న రోగులను వాళ్ళ ఇంటివద్దనే పరీక్షించి వైద్యసేవలు అందిస్తామని అన్నారు అనంతరం రోగులను పరీక్షించి మందు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, ఏఎన్ఎం లావణ్య, ఎంఎల్ హెచ్‌పీ అనూష, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఎంపీ విజయసాయిరెడ్డి తన స్వగ్రామమైన

ముత్తుకూరు మండలం తాళ్లపూడి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను బుధవా రం ఆయన ఓఎస్డి అయిన గోవిందరెడ్డి పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ, ఇరిగేషన్ నిధులతో నిర్మించే కోనేరు, దాని చుట్టూ ఏర్పాటు చేసే వాకింగ్ ట్రాక్ పండ్లను ఎప్పుడు చేస్తారని, ఎంత నిధులు అవసరమ వుతాయని అధికారులతో చర్చించారు. తాళ్లపూడి లో ఉన్న దొరువు ను కోనేరుగా మార్చి వాకింగ్ ట్రాక్, కోనేరు మధ్యలో ఫౌంటెన్ ఏర్పాటు చేసేందుకు సుమారుగా 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. సర్వేయర్ దాని చుట్టుకొలత ఎంత ఉంటుంది? ఎంత లోతు ఉంటుంది అనే వివరాలను రికార్డు పరంగా సిద్ధం చేసి ఓఎస్డి కి చూపించారు. దీని నిర్మాణానికి 30 లక్షల రూపాయలను జాతీయ ఉపాధి హామీ నిధుల ద్వారా 8 లక్షలు, ఇరిగేషన్ నిధుల నుండి 22 లక్షల ఖర్చు చేయ నున్నట్లు ఇరిగేషన్ ఈఈ నాగరాజు ఆయనకు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సిమెంట్ రోడ్డు డ్రైనేజీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏడి కెవిఎస్ ప్రసాద్, ఎంపీడీవో ప్రత్యూష, సచివాలయ కన్వీనర్ రాజేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రఘు పాల్గొన్నారు.

సముద్రాల లక్ష్మణయ్య మృతికి సంతాపం

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: సుప్రసిద్ధసంస్కృత పండితులు, సాహితీ వేత్త, మహామహో పాధ్యా య డాక్టరు సముద్రాల లక్ష్మణ య్య (86) సోమవారం రాత్రి తిరుపతిలో ఒక ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించారు. చిత్తూరు జిల్లా ఏర్పేడు వద్ద కాట్రకాయల గుంటలో జన్మించిన లక్ష్మణయ్య వ్యాసాశ్రమంలో కొంతకాలం సంస్కృతా ధ్యయనం తర్వాత తిరుపతి ప్రాచ్యకళాశాలలో శిక్షణపొందారు. తిరుపతిలో టీటీడీలో అధ్యాపకులుగా పనిచేస్తూ 42 గ్రంథాలను రచించారు. ధర్మ ప్రచార పరిషత్‌కు కార్యదర్శిగా, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా వారి సేవలనందించారు. భగవద్గీత ప్రాజెక్టుకు 2002-2007 స్పెషల్ ఆఫీసరుగా పనిచేసి శ్రీమద్భగవద్గీతను నాలుగు సార్లు వైవిధ్య భరితంగా వ్యాఖ్యానాలతో ప్రచురించి ఘనతను పొందారు. అన్నమయ్య ఆధ్యాత్మిక సంకీర్తనలకు వ్యాఖ్యానం రాసి భవిష్యత్తరాలకు, ఇతర వ్యాఖ్యానకారులకు ఆదర్శవంతంగా నిలిచారు. అన్నమయ్య కీర్తనల్లో వేదాలు, రామాయణ, మహాభారతాలు, ఉపనిషత్తులు, పురాణా ల్లోని అంశా లను అన్నమయ్య స్పృశించారు. వేదాంతధోరణితో రచించిన సంకీర్తనలు బహుళ ప్రాచుర్యం పొందాయి. జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం వారు వాచస్పతి పురస్కారాన్ని, మహామహోపాధ్యాయ బిరుదలనిచ్చి సత్కరించారు. వీరు నెల్లూరు లోని ప్రముఖ సాహితీవేత్త అల్లు భాస్కర రెడ్డికి నాలుగవ యేటనే సంస్కృతం నేర్పి రామాయణం చదివించారు.ప్రతియేటా సన్నిధి సాహిత్య సభకువారిని విశిష్ట అతిథిగ ఆహ్వానించేవారు భాస్కర రెడ్డి. వీరి మృతి సాహితీ రంగానికి, ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని అన్నమయ్య ప్రాజెక్టులో వ్యాఖ్యాన కారుడుగా పని చేస్తున్న నెల్లూరు నగరానికి చెందిన పద్యకవి, రచయిత డా. టేకుమళ్ళ వెంకటప్పయ్య, అంతర్జాతీయ కవి డా.పెరుగు రామకృష్ణ , కవయిత్రి సుజనారామం, వారి ప్రత్యక్ష శిష్యులు అల్లు భాస్కర రెడ్డి ఒక ప్రకటనలో తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

సంస్కృతీ, సంప్రదాయాలకు దర్పణం చేనేత వస్త్రాలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారతీయ సంస్కృతీ, సంప్రదాయా లకు దర్పణం పట్టే చేనేత వస్త్రాల విని యోగాన్ని పెంచి, చేనేత వృత్తిని, వారి ఆర్థిక ప్రగతిని ప్రోత్స హించాలని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర చేనేత, జౌళి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియం లో ఏర్పాటు చేసిన "స్టేట్ హ్యాండ్ లూమ్ ఎక్స్ పో -2023" చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ చక్రధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కొన్నేళ్లుగా చేనేత వృత్తిని నమ్ముకుని జీవించే చేనేత కార్మికులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోవిధాలుగా బాసటగా నిలుస్తోం దన్నారు. జిల్లాకు ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శనను కేటాయించి నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపు తూ ఈ విధమైన చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలకు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేయడం వల్ల చేనేత కార్మికు లను ప్రోత్స హించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతా యన్నారు. ఈ చేనేత వస్త్ర ప్రదర్శనలో వివిధ రాష్ట్రా లకు చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలకు చెందిన చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను ప్రదర్శిస్తున్నారని, ప్రజలు చేనేత వస్త్రాలను విరివిగా కొనుగో లు చేసి చేనేత కార్మికులను తమ వంతుగా ప్రోత్సాహించాలని కలెక్టర్ తెలి పారు. జిల్లా చేనేత జౌళి శాఖ, సెట్నల్ నాబార్డు వారి సహకారంతో ఈ చేనేత వస్త్ర ప్రదర్శ న అమ్మకం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశా రన్నారు. ఈ చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకా లు రెండు వారాలు పాటు నిర్వహి స్తున్నారని జిల్లా ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని, చేనేత వస్త్రాల కొనుగోలుతో చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ వారి ఆర్థికా భివృద్ధికి దోహద పడాలని ఆయన ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖాధికారి ఆనంద కుమార్, సెట్నల్ సిఈఓ పుల్లయ్య, నాబార్డు ఎజిఎమ్ రవి సింగ్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF 1st ADDL., SENIOR CIVIL JUDGE AT CHICKBALLAPUR

MIS No.32/2022

(O.S. No.62/2017)

PETITIONERS:1.Sri. Shivu, S/o Muniyappa @ Mariyappa, Aged about 43 years,

2. Mudduraj, S/o Muniyappa @ Mariyappa, Aged about 41 years,

3. Manjunath, S/o Muniyappa @ Mariyappa, Aged about 37 years,All are residing at Nandi Village and Hobli. Chickballapur Taluk. -V/s-

RESPONDENTS: Sri. Muniyappa @ Mariyappa and others

R-13 Sri. Chennuru Dananjaya Reddy, Aged about 62 years.R/at No.13/5, Kummari Street, Gudur. Nellur District, Andhra Pradesh

Paper publication

The petitioners have filed this petition for restoration of **O.S. NO.62/2017 dated 03/01/2022 on the file of 1st Addl., Senior Civil Judge, Chickballapur** with respect to the properties

1.Sy.No.75/2, measuring 0-05 guntas, including 0-01 gunta karab, bounded on East by Doddaballapur Road, West by: Muniyappa @Chikkonu land, North by: Thimmarayappa's house and South by: Munigangappa's property

2.Old Sy.No.99, new Sy.No.99/2, measuring 1-38 guntas, including 0-04 guntas karab, bounded on East by: Narasimhaswamy Hill, West by: Munishamappa's Sy No. 103, North by: Budigere Krishnappa's land and South by: late Munegowda & Anuradha Oswal Land

3. Old Sy.No.90/4, new Sy.No.90/4 a, b & c, measuring 1-22 guntas, bounded on East by: Darga Kennel, West by: Kennel, North by. D. Sheshagiri Raya's land and South by :Narasimhaiah's land

Items No.1 to 3 are situated at Nandi Village & Hobli, Chickballapur Taluk

4.Sy.No.68/2, measuring 1-22 guntus, out of which an extent of 20.08 gantas, bounded on East by: Narasimha Murthy's land, West by: Gadam Shetty land & remaining portion of same Sy No.68/2, Nort by: J. Ravi's land and South by: Prathap Naidu's land

5.Old Sy.No.68/2, new Sy No.68/4, measuring 21.1/3 guntas, out of which 12 guntas, bounded on East by: land of Sujatha Sy.No.68/5, West by: Land of G. Rathnaiah Sy.No.68/2, North by: Land of Munianjinappa Sy.No.70/2 and South by: Land of Sujatha Sy.No.68/5

6.Sy.No.68/2, measuring 1-22 guntas, out of which an extent of 20.08 guntas, bounded on East by: Land of G.R. Srinivas, West by:Land of Ramu, North by: Land of J. Ravi land and South by: Land of Ramesh Reddy

Items No.4 to 6 are situated at Kuppahalli Village, Nandi Hobli, Chickballapur Taluk.

The 13th respondent evaded to receive the summons from this Hon'ble Court.

The address of the 13th respondent is

R-13 Sri. Chennuru Dananjaya Reddy, Aged about 62 years, R/at No.13/5, Kummari Street, Gudur, Nellur District, Andhra Pradesh.

The 13th respondent is hereby to appear before the Hon'ble Court in person or duly instructed by his advocate on **17/4/23 at 11'O'clock.** If he failed to appear before the Hon'ble Court on such date the Hon'ble Court has proceed against 13h respondent and decide the matter according to law Given by the Hon'ble Court with seal and signature 28/02/2023

By Order of the Court

Sd/- Chief Ministerial Officer

Senior Civil Judge & C.J.M. Court

CHICKBALLAPURA

Advocate for petitioners

Sri. Krishna Kumar M., Advocate

No.259, Ground Floor, Hanumanthappa Building. Near Shanthi Sagar Hotel, Devanahalli Town.

ఎస్‌సి కార్పొరేషన్

ఎన్ఎస్ఎఫ్ బిసి రుణాలు ఎక్కడ?: ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ సి కార్పొరేషన్ ను మాల, మాదిగ, రెల్లి, కార్పొరేషన్లుగా వేరు వేరుగా చేసి ఆయా కార్పొరేషన్లకు చైర్మన్ లను కూడా నియ మించారు. కానీ ప్రభుత్వ వచ్చి నాలుగేళ్లు పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా వచ్చే రాష్ట్ర ప్రభుత్వ రుణాలుగా, సెంట్రల్ నుండి వచ్చే ఎన్ ఎస్ఎఫ్ బిసి, ఎన్ఎస్‌కె ఎఫ్‌డిఎస్ భూమి కొనుగోలు పథకం వంటి రుణాలు పక్కదారి మళ్లించి ఇప్పటి వరకు కార్పరేషన్ రుణాలు మంజూరు విషయం లో ప్రభుత్వం విఫలమైనదని, తాము కూడా ఈ రాష్ట్రం లో ప్రభుత్వ ఏర్పాటు విషయంలో తమ కార్య కర్తలు తమ నియోజక వర్గంలో జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన వారమే ఎన్నో ఏళ్లుగా ఇస్తున్న ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు ఆపి వేశారు.. సెంట్రల్ నుండి వస్తు న్న రుణాలు కూడా పక్కదారి మళ్లించారు.. ఇప్పటి కైనా మీరు ప్రస్తుతం జరగబోయే బడ్జెట్ సమావేశాలలో మాల, మాదిగ, రెల్లి, ఎస్‌టి, బిసి ముస్లిం మైనారటీ కార్పొరేషన్ లకు బడ్జెట్ కేటాయించాలని,ఏపి ఎంఆర్ పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి, వెంకటగిరి నియోజక వర్గ ఇన్చార్జ్ కోండాపురం వెంక టేశ్వర్లు డిమాండ్ చేస్తున్నామ ని బుధవారం రాపూరు మండ ల కార్యాలయం లో ఎంపిడిఓ వీర్రాజు కు వినతిపత్రం అందజే శారు.వీరితో పాటు జిల్లా ఏపి ఎం ఆర్ పిఎస్ ఉపాధ్యక్షులు కదిరి వేంకటేశ్వర్లు,రాపూరు మండల కన్వీనర్ ఏసిపోగు.చిట్టిబాబు, మండల, పట్టణ ఏపి ఎం ఆర్ పిఎస్ కార్యకర్తలు పా ల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం పేరుతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన లేఅవుట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్న

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి కాలనీ వెళ్లే మార్గంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు పాల్పడుతున్నారని, వెంకటేశ్వరపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి పెన్నా నది వరకు నూతన కాలువ నిర్మాణానికి మంజూరు చేశారని కానీ పక్కన ఉన్న లేఔట్ స్థలాన్ని పెంచుకోవడానికి కొత్తగా నిర్మిస్తున్నట్లు కల్వర్టులు జనార్దన్ రెడ్డి నగర్ లోకి వెళ్లే మార్గంలోకి దారి మళ్లించారని ఈ కల్వర్టు నిర్మాణం వల్ల స్థానిక ప్రజలకు నష్టం వాటిల్లుతోందని, వెంటనే అధికారులు దీనిపై చర్య తీసుకుని సంబంధిత ప్రైవేట్ లేఅవుట్ యాజమాన్యాలపై కల్వర్టు నిర్మిస్తు న్న కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య నెల్లూరు జిల్లా కన్వీనర్ ఎస్.కె మున్నా డిమాండ్ చేశారు. ఈ కల్వర్టు నిర్మాణం మార్గాన్ని మార్చడం వల్ల ఆ ప్రాంతంలో ప్రజలకు వర్షా కాలంలో పలు ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని, వెంటనే అధికారులు దీనిపై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కల్వర్టు నిర్మాణంలో లే అవుట్ యజమానులు అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడం వల్ల లే అవుట్ నిర్మాణం కూడా గతంలో ఉన్న విధంగా కాకుండా దాన్ని మార్చి నిర్మించడం వల్ల ఆ ప్రాంత ప్రజలు పలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. దీనిపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. గతంలో అయితే ఏ విధంగా కల్వర్టు నిర్మాణం ఉండినట్లే అదే విధంగా నిర్మించాలని అలా కాని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో ఉద్యమం చేపడతామని జిల్లా కన్వీనర్ మున్నా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు షానవాజ్ సర్దార్, 54వ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శి ఫయుం బాదుల్లా, గౌస్ బాషా, సబ్ భాష, సుల్తాన్, కరిముల్లా, మధు, షాజహాన్, బాబు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుపై

జాతీయ సదస్సుకు నెల్లూరు రచయితలకు ఆహ్వానం



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అమర జీవి పొట్టిశ్రీరాములు జయంతి ని పురస్క రించుకొని మదరాసు విశ్వ విద్యాలయం, అమరజీవి పొట్టిశ్రీరాము లు స్మారక భవన నిర్మాణ కమిటీ సంయుక్త ఆధ్వర్యం లో 16వ తేదీ గురువారం మదరాసు విశ్వవిద్యా లయం, మెరీనా శాఖలో "అమరజీవి-మూర్తిమత్వం" అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహించ నున్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య విస్తాలి శంకరరావు అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో దేశంలోని పలుప్రాంతాల నుండి కవులు, రచయితలు పత్ర సమర్పణ చేయ నున్నారు. నెల్లూరు నగరానికి చెందిన డా.పెరుగు రామకృష్ణ గాంధీజీ అడుగుజాడల్లో పొట్టిశ్రీరాములు అనే అంశంపై, డా.టేకుమళ్ళ వెంకటప్పయ్య వారి హరిజనసేవ పై, చిన్ని నారాయణరావు శ్రీరాములు త్యాగనిరతిపై, రామాపురం శ్రీనివాసులు వారి సత్యాగ్రహాల గురించి పత్రాలను సమర్పిస్తారు. తణుకు పట్టణా నికి చెందిన వాడ్రేవు సుందర్రావు కీలకోపన్యాసం చేయనున్న ఈ సభలో సినీగీత రచయిత భువన చంద్ర, మధురై కామరాజు విశవిద్యాల యాచార్యులు జె.వి.రమణ, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్మాణ కమిటీ సభ్యులైన డా.ఎం.వి.నారాయణగుప్త, డా.ఎ.వి శివకుమార్ తదితర ప్రముఖులు హాజరై పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని గురించి తెలియజేసి నివాళులర్పించనున్నారు.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పొందడంలో

ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతిపాదిస్తోందా?

- రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విదేశీ మారకం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పొందడం లో సహా యం, లాజిస్టిక్ మౌలిక సదుపాయాలను మెరుగు పరచడం, ఉపాధి కల్పన మొదలైన వాటిని పెంపొందించుకునేందుకు ట్రాన్స్‌షిప్ మెంట్ సౌకర్యా లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోందా? అలా అయితే వాటి వివరాలు తూర్పు వైపున ఆంధ్రప్రదేశ్ భారీ తీరప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ యాక్ట్ ఈస్ట్ పాలసీ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు తీరంలో ట్రాన్స్ షిప్‌మెంటు హబ్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందా? వాటి వివరాలను తెలపాలని పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. స్పందించిన కేంద్రమంత్రి సర్బానంద సోనోవా ప్రస్తుతం కొచ్చిన్‌లోని ఇంటర్నేషనల్కంటైన ట్రాన్స్‌షిప్ మెంట్ టెర్మినల్ పని చేస్తోంది. అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్ ప్రాజెక్ట్, గలాథియాలోని గ్రేట్ నికోబార్ దీవులలో భారత ప్రభుత్వంచే అభివృద్ధి చేయ బడుతోందని, ఇది ఫారెక్స్‌ను ఆదా చేయడంలో, విదేశీ పోర్ట్‌లలో ట్రాన్స్‌షిప్‌మెంటు కారణంగా నష్టపో వడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్స హించడం, కార్యాచరణ సామర్థ్యాలను మెరుగుపరచడం ఉపాధి కల్పనకు తోడ్పడు తుందన్నారు. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్ తూ ర్పు తీరంలో ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్ అభివృద్ధికి ప్రతిపాదన లేదన్నారు. గలాథియా బే వద్దనున్న అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్ ప్రాజెక్ట్ తూర్పు తీరానికి ట్రాన్స్‌షిప్ మెంట్ హబ్ గా కూడా పనిచేస్తుందని తెలిపారు.

బొగ్గు సరఫరా కొరత దృష్ట్యా తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

- రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'బొగ్గు సరఫరా కొరత దృష్ట్యా, ఈ వేసవిలో విద్యుత్ రంగానికి బొగ్గు కొరత ఏర్పడే అవకాశం ఉందా? ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని పవర్ ప్లాంట్‌లలో బఫర్ స్టాక్‌లను నిర్ధారించడానికి మంత్రిత్వ శాఖ తీసుకుంటున్న చర్యల వివరాలు బొగ్గు కొరతను తీర్చడానికి, ఎన్‌టిపిసి 150 మిలియన్ టన్నుల బొగ్గును దిగుమతి చేసుకోవాలని యోచిస్తోందా? కంపెనీలు వినియోగించుకున్న బొగ్గులో 10 శాతం దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందా? థర్మల్ పవర్ కంపెనీలు 10 శాతం శ్లాబును 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నాయా? అలా అయితే, దీనికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకున్నారా? బొగ్గు దిగుమతులపై రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం గురించి తెలపండి?' అని పార్లమెంట్ లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. స్పందించిన కేంద్రమంత్రి ఆర్.కె.సింగ్ , సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ దేశం లోని బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల బొగ్గు స్టాక్ స్థితిని రోజువారీగా పర్యవేక్షిస్తోందని, 5.03.2023 నాటికి, థర్మల్ పవర్ ప్లాంట్లవద్ద అందుబాటులో ఉన్న బొగ్గు స్టాక్ దాదాపు 34మెట్రిక్ టన్నులు, ఇది 85 శాతం పిఎల్ఎఫ్ అవసరంతో 12 రోజుల పాటు ప్లాంట్‌ను నడపడానికి సరిపోతుందని, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ జారీ చేసిన బొగ్గు నిల్వ నిబంధనలలో ఇది దాదాపు 50 శాతం ఈ వేసవిలో గరిష్ట డిమాండ్ 230 జి డబ్ల్యు వరకు ఉంటుందని అంచనా వేశామన్నారు. మినిస్ట్రీ ఆఫ్ పవర్ మంత్రిత్వ శాఖ ఈ వేసవి సమయంలో గరిష్ట డిమాండ్‌ను తీర్చేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ, బొగ్గు మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ కోల్ ఇండియా లిమిటెడ్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులతో కూడిన ఇంటర్-మినిస్టీరియల్ సబ్ గ్రూప్, థర్మల్ పవర్ ప్లాంట్‌లకు బొగ్గు సరఫరాను పెంపొందించడానికి, పవర్ ప్లాంట్‌లలో కీలకమైన బొగ్గు స్టాక్ పొజిషన్‌ను తగ్గించడంతో పాటు పవర్ సెక్టార్‌కు సంబంధించిన ఏవైనా ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కోవడానికి వివిధ కార్యాచరణ నిర్ణయాలు తీసుకోవడానికి క్రమం తప్పకుండా సమావేశం కావాలన్నారు.రైల్వే బోర్డుచైర్మన్ కార్యదర్శి, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, పర్యావరణ మంత్రిత్వ శాఖ,అటవీ వాతావరణ మార్పు కార్యదర్శి,విద్యుత్మంత్రిత్వశాఖతోకూడినఇంటర్ మినిస్టీరియ ల కమిటీ వృద్ధిని పర్యవేక్షించడానికి, బొగ్గు సరఫరా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తెలుసుకొనేందుకు ఏర్పాటు చేయబడిందన్నారు. దీని ద్వారా, క్యాప్టివ్ బొగ్గు బ్లాకుల నుండి బొగ్గు పంపడం కూడా క్రమం తప్ప కుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.మినిస్ట్రీ ఆఫ్ పవర్ ఆర్డర్ 20.02.2023, విద్యుత్ చట్టంలోని సెక్షన్11ప్రకారందిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్‌లు పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి, శక్తిని ఉత్పత్తి చేయడానికి ఆదేశాలు జారీచేసిందని, ఏప్రిల్,మే2023 నెలల్లో ఎటువంటి ప్రణాళికాబద్ధమైన అంతరాయం కలిగించవద్దని థర్మల్ పవర్ ప్లాంట్‌లను మినిస్ట్రీ ఆఫ్పవర్ ఆదేశించిందన్నారు. క్రంచ్ పీరియడ్‌లో 18 రోజుల పాటు దాదాపు 5000 మెగావాట్ల గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్ల నిర్వహణ కోసం ఎంపి మెకానిజం ఆమోదించిందన్నారు. ఎన్‌టిపిసి 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో దేశీయ బొగ్గు సరఫరా కొరతను తీర్చడం కొరకు తన గ్రూప్ స్టేషన్ల కోసం దాదాపు 5.4 మిలియన్ టన్నుల బొగ్గును దిగుమతి చేసుకోవాలని యోచిస్తోందన్నారు. దిగుమతి చేసుకున్న బొగ్గు ధర దేశీయ బొగ్గు ధరతో పోల్చదగింది కాదని, ఇది అధిక కెలోరిఫిక్ విలువను కలిగి ఉంటుందన్నారు. దిగుమతి చేసుకున్న బొగ్గు ధర అంతర్జాతీయ సూచీలతో ముడిపడి ఉంటుందని, దిగుమతి చేసుకున్న బొగ్గు, సముద్ర సరుకు రవాణా, భీమా మొదలైన అంశాలు అంతర్జాతీయ డిమాండు సరఫరా దృష్ట్యా మారుతూ ఉంటాయన్నారు. ప్రతి ఉత్పత్తి సంస్థ తన అవసరాలకు అనుగుణంగా బొగ్గును దిగుమతి చేసుకుంటుందని, దిగుమతి చేసుకున్న బొగ్గుతో సహా ఇంధన ధర, విద్యుత్ నియంత్రణ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఉత్పత్తి టారిఫ్‌లోకి పంపబడుతుందని తెలిపారు.

ముందుగానే అందుతున్న ప్రీ ఫైనల్ ప్రశ్నపత్రాలు

- విస్తుపోతున్న ఉపాధ్యాయులు
- దారి తప్పుతున్న విద్యార్థులు
- పదోతరగతి పాస్ పర్సంటేజ్ గతం కన్నా తగ్గే అవకాశం

విశాలాంధ్ర - ఉలవపాడు :విద్యార్థి జీవితంలో అత్యంత ముఖ్యమైన సమయం పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు మొట్టమొదటి సారి పబ్లిక్ పరీక్షలు రాసి తమ సామర్థ్యం కి తగ్గ మార్కులు సంపాదించి సర్టిఫికెట్ అందుకుంటారు. అలా అందుకున్న సర్టిఫికెట్ ఆ విద్యార్థులు జీవితంలో ఎంతో కీలకం ఇంత ప్రాముఖ్యత ఉన్న పదోతరగతి లో ఉత్తమ ఫలితాలు సాదించేందుకు కొందరు ఎంతో కష్టపడి సంవత్సరం పొడవునా ఒక యజ్ఞం లా కృషి చేస్తుంటారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు ను వార్షిక పరీక్షల కు సిద్ధం చేస్తుంటారు. అయితే ప్రస్తుతం విద్యార్థుల సామర్థ్యం కు కొలమానం గా ఉపయోగించే ప్రశ్నపత్రాలు లీకేజీ ఆందోళన కలిగిస్తోంది. యూట్యూబ్ టెలిగ్రావమ్ వంటి సాంఘీక మాధ్యమాల ద్వారా ముందుగా లభించడంతో విద్యార్థులు ముందుగా వాటినే చూసుకొని కొందరు అవే చదువుకొని పరీక్షలు రాస్తుండగా మరి కొందరు పుస్తకాల నుండి సమాధానాలు చింపుకొని వెళ్లి రాస్తున్నారు. దీనికి అలవాటు పడ్డ విద్యార్థులు వార్షిక పరీక్షలపై శ్రద్ధ చూపకపోవడం తో సంవత్సరం పొడవునా చదువులు నేర్పిన ఉపాధ్యాయులు ఆందోళన చెందు తున్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు మాత్రం పేపర్ ముందుగా వస్తుందని గమనించి తాము తయారు చేసుకున్న ప్రశ్నపత్రాలతో పరీక్షలు నిర్వహి స్తున్నారు. గత సంవత్సరం కూడా ఇలానే ఉండటంతో మండలంలోని కొన్ని పాఠశాల లో పది ఫలితాలు చాలా తగ్గాయి. అరవై మంది పిల్లలు ఉన్న పాఠశాల లో ఒకే సబ్జెక్ట్ లో 22 మంది విద్యార్థులు ఫెయిల్ వంటి పరిణా మాలు చోటు చేసుకున్నాయి. ఈ సంవత్సరం కూడా ఇలానే జరుగుతూ

ఉండటం తో విద్యార్థులు నడవడిక విద్యా ప్రమా ణాలు చదువు పట్ల ఆసక్తి తగ్గు తున్నాయి. ఈ నెల 9 నుండి రాష్ట్రంలో అన్ని పాఠశాల

లో ప్రీ ఫైనల్ పరీక్ష లు నివాహి స్తున్నారు. అయితే అవి పారదర్శకత కోల్పోయి చూచి రాత పరీక్షల ను తలపిస్తున్నాయి. మరో 17 రోజుల్లో పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యం లో ఈ లీకేజీ వ్యవహారం ఉపాధ్యాయ, తల్లిదండ్రులలో చర్చనీ యాంశంగా మారింది. ఇలాంటి అనైతిక వ్యవహారాలను కట్టడి చేయవల సిన విద్యా శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, తమ శాఖ ప్రమేయం లేకుం డా పత్రాలు బయటకు రావనే విషయం తెలుసుకున్న పలువురు విద్యావంతులు విద్యాశాఖ తీరును తప్పుపడుతున్నారు. ఎప్పటికైనా తగు చర్యలు చేపట్టి భావి భారత పౌరులను మంచి మార్గం లో నడిపేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.